## సాగర్ బోర్ వెల్స్

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 188, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శనివారం, 23-12-2023

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## రాహుల్ గాంధీపై ఢిల్లీ హైకోర్టు గరం..గరం



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై హైకోర్టు ఆగ్రహం ప్రదర్శిస్తోంది. ప్రధాని మోడీ లక్ష్యంగా అనుచిత వ్యాఖ్యలు చేయడంపై రాహుల్ గాంధీకి జారీ చేసిన నోటీసులపై ఎనిమిది వారాల్లో చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సరికాదని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంపై ఎన్నికల సంఘం ఇప్పటికే నోటీసులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేసిన హైకోర్టు, ఎనిమిది వారాల్లో దీనిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

నవంబర్ 22న ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని మోడీపై అనుచిత (పిక్ ప్యాకెట్) వ్యాఖ్యలు చేశారంటూ రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.

రాజకీయ నాయకులు అలాంటి వ్యాఖ్యలు చేయకుండా మార్గదర్శకాలు రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ భరత్ నగర్ కోరారు. మోడీని కించపరచడం సహా అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తులపై అనుచిత ఆరోపణలు చేయడాన్ని తప్పుబట్టారు. కాగా, రాహుల్ చేసిన వ్యాఖ్యలపై నవంబర్ 23నే ఎన్నికల సంఘం ఆయనకు నోటీసులు జారీ చేసింది. అయితే, రాహుల్ నుంచి ఇంత వరకు వివరణ రాలేదని ఈ కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మినీ పుష్కర్ణలతో కూడిన ద్విసభ ధర్మాసనం పేర్కొంది. ఎన్నికల సంఘం ఈ అంశాన్ని పరిశీలిస్తోంది. రాహుల్ కు జారీ చేసిన నోటీసులకు సమాధానం చెప్పేందుకు డెడ్‌లైన్ ముగిసింది. ఇప్పటివరకు ఎలాంటి వివరణ రాలేదు. కాబట్టి ఈ విషయంపై 8 వారాల్లోగా చర్యలు తీసుకోవాలని ఈసీని ఆదేశిస్తున్నామని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## రామమందిర ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు



- **400 మంది సాధువులు, ఆధ్యాత్మిక గురువులకు ఆహ్వానం**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఉత్తర్ ప్రదేశ్ లోని ఫైజాబాద్ జిల్లాలో నిర్మాణం పూర్తి చేసుకుంటున్న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి యోగీ ఆదిత్యనాథ్ సర్కార్ భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. జనవరి 22న జరిగే ఈ మహాఘట్టానికి ప్రధాని మోడీతో పాటు పలువురు జాతీయ స్థాయి ప్రముఖులు ముఖ్య అతిధులుగా హాజరు కానున్నారు.. వీరితో పాటు వివిధ వర్గాలకు చెందిన 400 మంది సాధువులకు కూడా ఆహ్వానాలు పంపినట్లు ఆలయ ట్రస్ట్ ప్రకటించింది.

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామ్ లల్లా విగ్రహాల ప్రతిష్టాపనతో పాటు పలు కార్యక్రమాల్ని ట్రస్ట్ ప్లాన్ చేస్తోంది. వీటికి అన్ని సంప్రదాయాలకు చెందిన 400 మంది సాధువులకు ఆహ్వానాలు పంపుతున్నట్లు ట్రస్ట్ తెలిపింది. వీరితో పాటు దేశ ప్రతిష్టను ఇనుమడింపచేస్తున్న పలువురు ప్రముఖులకు కూడా ఆహ్వానాలు పంపుతున్నట్లు వెల్లడించింది. అలాగే అయోధ్యలో జరుగుతున్న ఏర్పాట్లను కూడా ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం కోసం ఆ ప్రాంతంలో తీర్థక్షేత్రపురం నిర్మిస్తున్నట్లు ట్రస్ట్ వెల్లడించింది. ఇందులో ఆరు గొట్టపు బావులు, ఆరు వంటశాలలు, ఓ పది పడకల ఆస్పత్రి, అందులో 150 మంది డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. ఈ డాక్టర్లను దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రప్పిస్తున్నట్లు ట్రస్ట్ పేర్కొంది. అలాగే రామమందిరం ప్రారంభానికి వచ్చే లక్షలాది భక్తులకు భోజన ఏర్పాట్లు కూడా భారీ ఎత్తున చేస్తున్నట్లు వెల్లడించింది.

ఈ కార్యక్రమానికి శంకరాచార్యులందరితో పాటు మహామండలేశ్వరుల్ని, సిక్కు, బౌద్ధ ఆధ్యాత్మిక గురువుల్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు ట్రస్ట్ తెలిపింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వామినీ నారాయణ్, గాయత్రీ పరివార్, మీడియా సంస్థల ప్రతినిధులు, క్రీడాకారులు, రైతుల్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు పేర్కొంది. శిల్పులు గణేష్ భట్, అరుణ్ యోగిరాజ్, సత్యనారాయణ్ పాండే చెక్కిన రామ్ లల్లా విగ్రహాలను ప్రతిష్టిస్తామని ప్రకటించింది. అసలు కార్యక్రమం జనవరి 22నే అయినా దీనికి సంబంధించిన అనుబంధ కార్యక్రమాలు మాత్రం జనవరి 16 నుంచే ప్రారంభమవుతాయని ట్రస్ట్ తెలిపింది.

## ఏపీలో ఈసీ టీం..

ఏపీలో ఎన్నికల జోరు కనిపిస్తోంది. ప్రధాన పార్టీలు ఎన్నికల వ్యూహాలతో సిద్ధం అవుతున్నాయి. ఎన్నికల సంఘం ఏపీలో పర్యటనకు వచ్చింది. దీంతో ఎన్నికల షెడ్యూల్ ముందుగానే విడుదల అవబోతున్నాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈసీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షకు నిర్ణయించింది. బోగస్ ఓట్ల పై ఫిర్యాదుల విషయంలోనూ నిర్ణయం తీసుకోనుంది. ఫిబ్రవరి 15-20 మధ్య ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఇటు సీఎం జగన్ అభ్యర్థుల మార్పుతో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. అటు టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు పైన త్వరలో ప్రకటన చేయనున్నారు. ఇక అన్ని పార్టీలు ఫిబ్రవరి ద్వితీయార్ధంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. దీనికి తగినట్లుగానే కేంద్రం ఎన్నికల సంఘం టీం ఏపీకి వస్తోంది. టీం సభ్యులు రెండు రోజులు అధికారులతో సమీక్షలు నిర్వహించి, ఎన్నికల ఏర్పాట్లు పైన సూచనలు చేస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు..సిబ్బంది వివరాలను సేకరించింది.

ఏపీలో బోగస్ ఓట్ల అంశం పైన టీడీపీ, వైసీపీ పోటా పోటీగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసాయి. వీటి పైన ఎన్నికల సంఘం ఆరా తీస్తోంది. ఎన్నికల సంఘం అధికారులు ఈ 23న జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లతో పాటు ముఖ్య అధికారులతో సమావేశం కానున్నారు. బోగస్ ఓట్ల పైన, ఎన్నికల విధుల కేటాయింపు పైన అధికారులతో సమీక్ష చేయనున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు వంటి విషయాలపై ఉన్నతాధికారులతో చర్చించనున్నట్లు తెలిసింది. దీంతో ఎన్నికలు అనుకున్న సమయం కంటే ముందుగానే వచ్చే అవకాశాలున్నాయని అందుతున్న సమాచారంతో పార్టీలు అప్రమత్తం అవుతున్నాయి. ఈ పర్యటన వేళ మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# అంగన్వాడి కార్యకర్తలు,అంగన్వాడి సహాయకురాళ్ళు-ప్రభుత్వము

## వారి సమస్యలను పరిష్కరించుటకు చర్యలు చేపట్టడం...

**రాజధాని వార్తలు, అమరావతి:** అంగన్వాడి కార్యకర్తలు , అంగన్వాడి సహాయకురాళ్ళు డిసెంబర్ 12, 2023 నుండి వారి డిమాండ్లను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపడుతున్న నేపధ్యములో, ప్రభుత్వమువారు వారి సమస్యలను దృష్టిలో పెట్టుకుని వాటిని పరిష్కరించుటకు చర్యలు చేపట్టడం జరిగింది.





1.అంగన్వాడి సెంటర్లు అద్దె భవనాలలో నిర్వహించబడుతున్న వాటికీ ప్రభుత్వం వారు సానుకులంగా స్పందించి నిధులను విడుదల చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామీణ/గిరిజన ప్రాంతాలలో ఉన్న 16575 అద్దె భవనాలకు, పట్టణ సముదాయములో ఉన్న 6705 అద్దె భవనాలకు Rs.66.54 కోట్ల రూపాయలనిధులను మంజూరు చేయడం జరిగింది. మరియు సంబంధిత అద్దె బకాయిలు రాష్ట్రం మొత్తం లో అన్ని అద్దె కేంద్రాలకు చెల్లించుట జరుగుచున్నది.

b.అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన చీపురులు, బకెట్లు, మగ్గులు, ఫినాయిల్, సబ్బులు, స్టేషనరీ లాంటి అవసరాలను తీర్చడానికి 48770 మెయిన్ అంగన్వాడి సెంటర్స్ కు (ఒక మెయిన్ అంగన్వాడి సెంటర్ కు Rs.500/-) 6837 మినీ అంగన్వాడి సెంటర్స్ కు (ఒక మినీ అంగన్వాడి సెంటర్ కు Rs.250/-) మొత్తం 55607 సెంటర్లకి Rs.7.81 కోట్ల రూపాయలనిధులను మంజూరు చెయ్యటం జరిగినది.

C. సొంత భవనాల నిర్వహణ అనగా గోడల పెయింటింగ్ లు, చిన్నపాటి మరమ్మత్తుల క్రింద 21206 అంగన్వాడి సెంటర్స్ కు (ఒకొక్క కేంద్రానికి Rs.3000/- రూపాయల చొప్పున) Rs.6.36 కోట్ల రూపాయలనిధులు విడుదల చేయడమైనది. ఈ నిధులను అంగన్వాడి కార్యకర్తలే కేంద్రం యొక్క అవసరమును బట్టి ఖర్చు చేయుదురు.

2. అంగన్వాడీ సహాయకురాలను అంగన్వాడీ కార్యకర్తలుగా నియమించేందుకు వయోపరిమితిని 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరములకు పెంచుతూ G.O.MS:44 తేది 20.12.2023 జారీ చేయడం జరిగింది.

3. TA/ DA సౌకర్యం కల్పించాలని వర్కర్స్ మరియు హెల్పర్స్ కోరియున్నారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వారు నిశితంగా పరిసశీలించిన తరువాత అంగన్వాడీ వర్కర్లకు TA/DA నెలకు ఒకసారి మరియు అంగన్వాడి హెల్పర్లకురెండు నెలలకు ఒకసారి%టూా/డూా% క్లెయిమ్ చేసుకునేందుకు ప్రభుత్వం మెమో నెంబర్.2303564/2023/ PROG-I-A1,dt.20.12.2023 ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ ఉత్తర్వులు జారీ చేయబడిన తేది నుండి అమలు చేయబడును.

4.అంగన్‌వాడీ వర్కర్లు మరియు హెల్పర్‌ల కొనసాగింపుకు గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ణయించింది మరియు రాష్ట్రంలో 62 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ వర్కర్లుకు రూ.1 లక్ష మరియు హెల్పర్‌లకు రూ.40000 వేలు సర్వీస్ ముగింపు ప్రయోజనాలను అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంG.O.MS.No:47 తేది 20.12.2023ద్వారాప్రభుత్వంఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

rajadhanivartalu.com



